# కేంద్ర రాష్ట్ర సంబంధాలు

1. సమాఖ్య విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?

**జ:కెనడా**

2. కేంద్ర, రాష్ట్ర సంబంధాల గురించి తెలిపే అధికరణం?

**జ:ఏడో అధికరణం**

3. కేంద్ర, రాష్ట్ర సంబంధాల గురించి తెలిపే అధికరణం 245–300 వరకు ఏ భాగంలో చేర్చారు?

**జ:11, 12 భాగాలు**

4. ఏ అంశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ జరగలేదు?

**జ:న్యాయపరమైన అంశం**

5. ఏ అధికరణం ప్రకారం మొత్తం అంశాలను మూడు జాబితాలుగా విభజించారు?

**జ:అధికరణం–246**

6. ఉమ్మడి జాబితాను ఎక్కడి నుంచి గ్రహించారు?

**జ:ఆస్ట్రేలియా**

7. కేంద్ర జాబితాలో చేర్చిన ప్రధాన అంశాలు?

**జ:విదేశీ వ్యవహారాలు, రక్షణ, రైల్వేలు, బ్యాంకింగ్, కరెన్సీ, పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్, నౌకా కేంద్రాలు, ఎన్నికలు, పౌరసత్వం, అణుశక్తి.**

8. రాష్ట్ర జాబితాలోని ప్రధాన అంశాలు?

**జ:శాంతి భద్రతలు, పోలీసు, వ్యవసాయం, నీటిపారుదల, ఆరోగ్యం, గ్రంథాలయాలు, గనులు, వడ్డీ వ్యాపారం**

9. ఉమ్మడి జాబితాలోని ప్రధాన అంశాలు?

**జ:విద్య, సివిల్ చట్టం, వివాహం, విడాకులు, అడవులు, విద్యుచ్ఛక్తి, పర్యావరణం, వన్యమృగాల పరిరక్షణ , జనాభా నియంత్రణ, ప్రణాళికలు, తూనికలు, కొలతలు.**

10. అవశిష్ట అధికారాలను ఎక్కడి నుంచి గ్రహించారు.

**జ:కెనడా**

11. అవశిష్ట అధికారాలపై శాసన అధికారం ఎవరికి ఉంది?

**జ:పార్లమెంట్**

12. రాష్ట్ర జాబితాలోని ఏదైనా అంశాన్ని జాతీయ ప్రాముఖ్యమైందిగా రాజ్యసభ గుర్తిం చి 2/3 వంతు మెజారిటీతో తీర్మానిస్తే ఆ అంశంపై పార్లమెంట్ శాసనం చేస్తుంది. అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం–249**

13. జాతీయ అత్యవసర సమయంలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై కేంద్రం శాసనాలు చేస్తుంది అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం –250**

14. అధికరణం 252 ప్రకారం వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

**జ:1972లో**

15. మానవ అవయవాల మార్పిడి చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

**జ:1994లో**

16. ఏదైనా రాష్ట్ర శాసనం కేంద్ర శాసనానికి విరుద్ధంగా ఉంటే... రాష్ట్ర శాసనమే రద్దు అవుతుంది అని తెలిపే అధికరణం?

**జ:అధికరణం 254**

17. అధికరణం 356ను మొదట ఏ రాష్ట్రంలో ఉపయోగించారు?

**జ:పంజాబ్**

18. రాష్ట్ర కార్యనిర్వహణ పార్లమెంట్ చట్టాలకు లోబడి కొనసాగాలి అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం 256**

19. రాష్ట్రాల్లోని  కేంద్ర ఆస్తులను రాష్ట్రాలు పరిరక్షించాలి.. లేకుంటే ఆ రాష్ట్రప్రభుత్వం పై చర్య తీసుకోవచ్చు అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం–257**

20. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లు వివాదాస్పదమైందిగా గవర్నర్ భావించి నప్పుడు ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు పంపొచ్చు అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం–200**

21. కేంద్ర రాష్ట్రాల మధ్య, రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం కోసం రాష్ట్రపతి అంతరాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలి అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం–263**

22. పార్లమెంట్‌కు ఎన్ని అంశాలపై పన్ను విధించే అధికారం ఉంది?

**జ:14 అంశాలు**

23. రాష్ట్రాలకు ఎన్ని అంశాలపై పన్ను విధించే అధికారం ఉంది?

**జ:20 అంశాలు**

24. చట్ట బద్ధత లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పన్నులూ విధించరాదు అని పేర్కొనే అధికరణం?

**జ:అధికరణం–265**

25. కేంద్రం విధించి, రాష్ట్రం వసూలు చేసి వచ్చిన ఆదాయాన్ని రాష్ట్రమే తీసుకునే పన్నుకు ఉదాహరణ?

**జ:స్టాంప్ డ్యూటీ**

26. సర్వీస్ టాక్స్‌ను రాజ్యాంగంలో ఎప్పుడు చేర్చారు?

**జ:2003లో 88వ సవరణ ద్వారా**

27. సర్వీస్ టాక్స్ ఎవరు విధిస్తారు. వచ్చిన ఆదాయాన్ని ఎవరు పంచుకుంటారు?

**జ:కేంద్రం విధిస్తుంది. కేంద్రమే వసూలు చేస్తుంది. ఆదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటాయి**

28. కేంద్రం విధించి, కేంద్రమే వసూలు చేసి వచ్చిన ఆదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకునే పన్నుకు ఉదాహరణ?

**జ:ఆదాయం పన్ను**

29. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లను ఇస్తుంది?

**జ:అధికరణం-275**

30. కేంద్రప్రభుత్వానికి అధిక అదాయాన్ని సమకూర్చే పన్ను?

**జ:కార్పొరేట్ పన్ను**

31. సంఘటిత నిధుల గురించి తెలిపే అధికరణం?

**జ:అధికరణం-266**

32. సంఘటిత నిధులపై ఎవరికి నియంత్రణ ఉంటుంది?

**జ:కేంద్రంలో పార్లమెంటుకు, రాష్ట్రంలో శాసనసభకు**

33. సంఘటిత నిధులను దేనికి ఖర్చు చేస్తారు?

**జ:ప్రముఖుల జీత భత్యాల చెల్లింపులకు**

34. ఆగంతక నిధుల గురించి తెలిపే అధికరణం?

**జ:అధికరణం-267**

35. ఆగంతక నిధులపై ఎవరికి నియంత్రణ ఉంటుంది?

**జ:కేంద్రంలో రాష్ట్రపతికి, రాష్ట్రంలో గవర్నర్‌కు**

36. ఆగంతక నిధులను దేనికి ఖర్చు చేస్తారు?

**జ:ఊహించని ఖర్చులు**

37. ఆర్థిక సంఘం నివేదికను పార్లమెంట్ ముందు ఉంచేది?

**జ:రాష్ట్రపతి**

38. ఆర్థిక సంఘం చైర్మన్‌గా నియామకం కావడానికి అర్హత?

**జ:ప్రజా సంబంధాల్లో ప్రావీణ్యం**

39. ఏ సంఘం అధికారాల ఫలితంగా ఆర్థిక సంఘం విధులను నియంత్రిస్తున్నారు?

**జ:ప్రణాళికా సంఘం**

40. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయ పెరుగుదలకు ప్రత్యామ్నాయ మార్గాలను సిఫారసు చేసేది?

**జ:ఆర్థిక సంఘం**

41. నాలుగో ఆర్థిక సంఘం అధ్యక్షుడు?

**జ:రాజమన్నార్**

42. కేంద్ర రాష్ట్ర సంబంధాల వివాదాలను సమీక్షించిన మొదటి కమిటీ?

**జ:మొదటి పరిపాలన సంస్కరణల సంఘం**

43. 1966-67లో నియమించిన మొదటి పరిపాలన సంస్కరణల సంఘానికి అధ్య క్షుడు?

**జ:మురార్జీదేశాయ్**

44. లోక్‌పాల్, లోకాయుక్త వ్యవస్థను ఏర్పాటు చేయాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ:పరిపాలన సంస్కరణల సంఘం**

45. పరిపాలన అనుభవం ఉన్న వ్యక్తినే గవర్నర్‌గా నియమించాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ:పరిపాలన సంస్కరణల సంఘం**

46. కేంద్ర రాష్ట్ర సంబంధాల పరిశీలనకు 1969లో తమిళనాడు ప్రభుత్వం నియమించిన కమిటీ?

**జ:రాజమన్నార్**

47. భారత రాజ్యాంగంలోని ఏక కేంద్ర ప్రభుత్వ ధోరణులను వ్యక్తం చేసిన కమిటీ?

**జ:రాజమన్నార్**

48. అధికరణం-356ను తొలగించాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ:రాజమన్నార్**

49. రాజ్యసభలో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సాఫారసు చేసిన కమిటీ?

**జ:రాజమన్నార్**

50. అవశిష్ట అధికారాలను రాష్ట్రాలకు బదలాయించాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ:రాజమన్నార్**

51. కేంద్ర రాష్ట్ర సంబంధాలకు సంబంధించి సిక్కు మత నాయకులు చేసిన తీర్మానం?

**జ:ఆనందపూర్ సాహెబ్ తీర్మానం-1973**

52. జాతీయ ప్రాముఖ్యమున్న అంశాలను మాత్రమే కేంద్రం ఉంచుకొని, మిగతా వాటిని రాష్ట్రాలకు బదలాయించాలని సిఫారసు చేసింది?

**జ:ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం**

53. భారత రాజ్యాంగంలోని రాష్ట్రాల సమ్మేళనం అనే పదాన్ని తొలగించి సమాఖ్య అనే పదాన్ని చేర్చాలని సిఫారసు చేసింది.

**జ:పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మెమోరాండమ్ -1977**

54. కొత్త రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది?

**జ:పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ మెమోరాండమ్**

55. కేంద్ర రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి 1983లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ?

**జ:రంజిత్‌సింగ్ సర్కారియా**

56. గవర్నర్ నియామకానికి సంబంధించి నిబంధన 155ని సవరించాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ:సర్కారియా**

57. గవర్నర్‌గా పదవీ విరమణ చేసిన వ్యక్తి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు తప్ప ఇతర పదవులు చేపట్టరాదని సిఫారసు చేసిన కమిషన్?

**జ:సర్కారియా**

58. శాసనసభను సమావేశపరిచి మెజార్టీ సభ్యులు బలపరచిన అభ్యర్థినే ముఖ్యమంత్రిగా నియమించాలని సిఫారసు చేసింది?

**జ:సర్కారియా కమిటీ**

59. కేంద్ర రాష్ట్ర సంబంధాల సమీక్షకు 2007లో కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ?

**జ:మదన్‌మోహన్ పుంఛీ కమిషన్**

60. ఏ ఫార్ముాలా ప్రకారం కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరులు పంపిణీ అవు తున్నాయి?

**జ: గాడ్గిల్ ఫార్ముాలా**

61. 2005లో నియమించిన రెండో పరిపాలన సంస్కరణల సంఘం అధ్యక్షుడు?

**జ:వీరప్ప మొయిలీ**

62. ఓబీసీలకు వృత్తి విద్యా సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని సిఫారసు చేసింది?

**జ:రెండో పరిపాలన సంస్కరణల సంఘం**

## 2008- గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

**1. జోనల్ మండలాలను దేని ద్వారా స్థాపించారు?**

1)రాష్ట్రాల పునర్విభజన చట్టం–1956

2)అంతర రాష్ట్ర నీటి తగాదాల చట్టం– 1956

3)పాలనా ట్రిబ్యునళ్ల చట్టం–1985

4)భారత స్వాతంత్ర్య చట్టం–1947

**జ:** 1.

**2. భారత రాజ్యాంగాన్ని అర్థ సమాఖ్యగా వర్ణించింది?**

1) కె.సి.వేర్ 2) ఆస్టిన్

3) ఆపిల్ బీ 4) మారిస్ జోన్స్

**జ:** 1

3. కేంద్ర ఆదాయ వనరుల్లో 29 శాతం రాష్ట్రాలకు ఇవ్వాలని ప్రతిపాదించిన ఆర్థిక సంఘం?

1) 9 2)8 3) 6 4) 10

జ: 4

4. రాజ్యాంగం అవలంబించిన రాజకీయ వ్యవస్థ కాలానుగుణంగా, పరిస్థితులకు అనుగుణంగా ఏక కేంద్ర, సమాఖ్య లక్షణాలు రెండింటినీ కలిగి ఉంటుందని పేర్కొన్న వారు?

1) నెహ్రూ 2) అంబేద్కర్

3) ఆపిల్‌బీ 4) పటేల్

జ: 2

5. ఆర్థిక, సామాజిక ప్రణాళికను రాజ్యాంగం లోని ఏ జాబితాలో చేర్చారు?

1) ఉమ్మడి 2) కేంద్ర 3)రాష్ట్ర 4) స్థానిక

జ: 1

SAKSHI